క్లుప్తంగా

సైనికుల్లా పనిచేస్తాం



సీఎం జగన్‌తో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి తేజేశ్వర్‌రెడ్డి

కదిరి: వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి తేజేశ్వర్‌రెడ్డి మంగళవారం సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సందర్భంగా తనకల్లు మండలం చీకటిమానిపల్లి వద్ద సీఎం బస చేసిన చోట ఆయనను కలిసి, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలిచేందుకు తామంతా సైనికుల్లా పని చేస్తామని తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ కూడా సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

బాబు మాటలు నమ్మి మోసపోవద్దు

కొత్తచెరువు: ప్రతిపక్ష నేత చంద్రబాబు పచ్చి మోసకారి అని, ఎన్నికల వేళ ఆయన మాటలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మి మోసపోవద్దని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తెలిపారు. మండలంలోని తిరుమలదేవరపల్లి, కనిశెట్టిపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో బ్యాంకుల్లోని బంగారం ఇంటికి రావాలంటే బాబు రావాలని ఇలా 600 హామీలతో అధికారంలోకి వచ్చి.. వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి, సర్పంచ్ కేశవరెడ్డి, తలమర్ల రెడెప్పరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మటన్ శంకర్, రామసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, ఎంపీటీసీ సాంబశివారెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి



వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ సర్పంచ్ గంగాద్రి

గాండ్లపెంట: కురుమామిడి మాజీ సర్పంచ్ మాలే గంగాద్రి మంగళవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, గాండ్లపెంట వైఎస్సార్‌సీపీ నాయకులు పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రామాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



గాండ్లపెంటలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

అమడగూరు: వేసవి దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తహసీల్దార్ రామనాథరెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గాండ్లపెంట: గాండ్లపెంట సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ రహంతుల్లా, ఎంపీడీఓ రామానాయక్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సునిత, కార్యదర్శి సయ్యద్‌బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు విద్యలో రాణిస్తే ఉజ్వల భవిత



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యురాలు రాజేశ్వరి

ధర్మవరం అర్బన్: బాలికలు విద్యలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు నాగరత్న, ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి, రాజేశ్వరి తెలిపారు. పట్టణంలోని కేజీబీవీలో మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చదువు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

వృద్ధులకు వస్త్రాల పంపిణీ

పట్టణంలోని రాజేంద్రనగర్‌లోనున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశామని ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు తెలిపారు. 40మందికి దుస్తులు అందించామన్నారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పర్వీన్, లక్ష్మి, గాయత్రి, చంద్రిక, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

కక్ష కట్టి.. కష్టాల్లోకి నెట్టి..





ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధురాలు పేరు అల్లు పుల్లమ్మ. తాడిమర్రి మండలం రామాపురం గ్రామానికి చెందిన ఈమె దివ్యాంగురాలు. పదేళ్ల క్రితం కిందపడినపుడు వెన్నెముకకు దెబ్బ తగలడంతో కాళ్లు చచ్చుబడిపోయాయి. వికలాంగుల పింఛన్ పొందుతున్న ఈమె గత టీడీపీ హయాంలో పింఛన్ పొందడానికి అష్టకష్టాలు పడేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చి జగన్ సీఎం కాగానే వలంటీర్లు ఉదయం ఆరు గంటలకే ఇంటివద్దకు వచ్చి పింఛన్ అందించేవారు. దీంతో ఆమె ఎంతో ఆనందంగా జీవనం గడిపేది. ప్రస్తుతం చంద్రబాబు అండ్ కో... వలంటీర్లు ఇంటివద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయకూడదని కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. మూడు కిలోమీటర్ల దూరంలోని సచివాలయం వద్దకు ఎలా వెళ్లాలో అని ఆందోళన చెందుతోంది.



కొత్తచెరువు మండలంలోని భైరాపురం గ్రామానికి చెందిన గంగప్పగారి సుబ్బమ్మ (80) ఇటీవల తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో పేగు సంబంధిత ఆపరేషన్ చేయించుకుంది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చాక మంచానికే పరిమితమైంది. ఈ నెల పింఛన్ డబ్బు కోసం సచివాలయం వద్దకు రావాలని అధికారులు చెబుతున్నారు. మందులు కొనాలి.. దయచేసి తనకు ఇంటి దగ్గరే పింఛన్ ఇప్పించండయ్యా అని వేడుకుంటోంది. ఇంతకాలం ఇంటి వద్దే పింఛన్ అందుకునే దాన్నని.. ఇప్పుడు వలంటీర్లను ఇంటి వద్దకు రాకుండా చేశారని.. ఆవేదన వ్యక్తం చేస్తోంది.

- చంద్రబాబు అండ్ కో కుట్రతో వలంటీర్ల సేవలు దూరం
- సచివాలయం వద్దకే వెళ్లి పింఛన్ తెచ్చుకోవాలని ఉత్తర్వులు
- అవ్వతాతలకు తప్పని ఇబ్బందులు
- ముంగిటకే వచ్చి వలంటీర్లు పింఛన్ అందిస్తే తప్పేంటని ఆవేదన

తాడిమర్రి/ ముదిగుబ్బ/ గాండ్లపెంట/కొత్తచెరువు/: దశాబ్దాలుగా కొనసాగుతున్న పస్తులు.. పడిగాపులు.. వ్యయప్రయాసల నుంచి ఉపశమనం కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ– వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేపట్టారు. ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి ఠంచన్‌గా పింఛన్ అందుతూ వస్తోంది. హాయిగా సాగిపోతున్న పింఛన్ పంపిణీకి ఎన్నికల వేళ బ్రేక్ పడింది. పింఛన్ పంపిణీలో వలంటీర్లను భాగస్వామ్యం చేయరాదంటూ టీడీపీ ప్రేరేపిత వ్యక్తులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ వలంటీర్లను దూరం పెడుతూ.. సచివాలయాల వద్ద అధికారుల ద్వారా పింఛన్ పంపిణీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక భద్రత కింద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగులు, చర్మకారులు, డప్పు కళాకారులు, చేనేత కార్మికులు తదితరులు పింఛన్ పొందుతున్నారు. వీరిలో వయసు పైబడిన వారు, సహాయకులు లేనిదే కదలలేని వారు, ఇతర ప్రాంతాల్లో చికిత్సలు పొందుతున్న వారు సచివాలయానికి వెళ్లి తీసుకోవడం కష్టంతో కూడుకున్న పని. తమకు మళ్లీ పాత రోజులు.. నరకయాతనలను తిరిగి పరిచయం చేస్తున్నారని పింఛన్‌దారులు మండిపడుతున్నారు. అభాగ్యులు.. అచేతనావస్థలోని వారిపై కక్ష కట్టి కష్టాల్లోకి నెడుతున్న వారికి, వెనుక ఉండి నడిపిస్తున్న వారికి మా ఉసురు తగిలి తీరుతుందని శాపనార్థాలు పెడుతున్నారు. తమను కష్టాల నుంచి గట్టెక్కించి.. కుటుంబంలో గౌరవం కల్పించి.. మమ్మల్ని మనుషులుగా గుర్తించి.. జీవితంపై భరోసా కల్పించిన పాలకునికే మా మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

మా ఉసురు తగులుతుంది



టీడీపీ గవర్నమెంట్‌లో రెండురోజులు క్యూలో పడిగాపులు కాసి పింఛన్ తీసుకునే వాళ్లం. జగన్ సీఎం అయ్యాక వలంటీర్ల ద్వారా ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్ అందించారు. దీన్ని చంద్రబాబునాయుడు ఓర్వలేక తన మనుషుల ద్వారా ఎన్నికల కమిషన్‌కు వలంటీర్లపై ఫిర్యాదు చేయించాడని ఊర్లో అందరూ అంటున్నారు. మూడు నెలల పాటు పింఛన్‌ను సచివాలయంలో ఇస్తారని చెబుతున్నారు. నాకు ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంది. దూరాన ఉన్న సచివాలయానికి వెళ్లి తెచ్చుకునే పరిస్థితుల్లో లేను. ఇంటి వద్దకే పింఛన్ ఇచ్చే కార్యక్రమాన్ని నిలిపివేసిన వారికి మా ఉసురు కచ్చితంగా తగులుతుంది.

– చాకలి ఎల్లమ్మ, రాళ్లనంతపురం క్రాస్, ముదిగుబ్బ మండలం

కఠినాత్ముల మనసు కరగదా!



నా వయసు 80 ఏళ్లు దాటింది. నరాలు పట్టేయడంతో నడవలేకున్నా. మంచానికే పరిమితమయ్యాను. ప్రతి నెలా వలంటీరు వచ్చి వేలిగుర్తు వేయించుకుని పింఛన్ ఇచ్చేవాడు. ఉన్నపళంగా పింఛన్లు వలంటీర్లు ఇవ్వకూడదంటున్నారు. సచివాలయానికే వెళ్లి తెచ్చుకోమంటున్నారు. గతంలో పింఛన్ కోసం పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ తిరిగి.. వారు ఎప్పుడు ఇస్తే అప్పుడు తెచ్చుకున్న కాలాలు గుర్తుకు ఉన్నాయి. నడవ లేని స్థితిలో ఉన్న వారిని చూసినపుడైనా కఠినాత్ములకు మనసు కరగకుండా పోయిందే..! వాళ్ల స్వార్థం కోసం.. మాకు కష్టాలా..?

– గజ్జల నరసమ్మ, మునగలవారిపల్లి, గాండ్లపెంట

ప్రతిపక్ష నేతది రాక్షసానందం



37వ వార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 270 కుటుంబాలు



20వ వార్డు ఇన్‌చార్జ్ ఉడుముల రాము ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 105 కుటుంబాలు

- పేదలకు పథకాలు అందకుండా కుట్రలు
- ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించాలి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- టీడీపీ నుంచి 375 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం: అవ్వాతాతలకు వలంటీర్ ద్వారా ఇంటి వద్ద పింఛన్ అందకుండా అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. పేదలకు సంక్షేమం అందకుండా కుట్రలు చేస్తూ రాక్షసానందం పొందుతున్నాడని ఆగ్రహించారు. ఈ ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించడం ద్వారా చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 375 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఇందులో 37వ వార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నారాయణస్వామి, ఎర్రా వెంకటస్వామి, శంకర చంద్రశేఖర్, ముల్లా మహబూబ్‌బాషా, చింతగింజల శ్రీనివాసులు, గుర్రం వెంకటనారాయణలతో పాటు 270కుటుంబాల వారు ఉన్నారు. అలానే 20వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఉడుముల రామచంద్ర ఆధ్వర్యంలో చక్రపాణి, శంకర మహేష్, బాబ్‌జాన్, అన్వర్‌బాషా, మద్దన నాగరాజు, మాదన చంద్రశేఖర్, కేతాగోపాల్‌లతో పాటు 105 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పేదలకు కొండంత అండ జగనన్న

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ ఐదేళ్లలో ప్రజలకు కొండంత అండగా ఉన్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించి పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. అమ్మ ఒడి ద్వారా పిల్లల చదువులకు సాయం అందిస్తూ, జగనన్న, విద్యా, వసతి దీవెన ద్వారా పిల్లలకు ఉన్నత చదువులకు తోడ్పాటు అందించారన్నారు. నాడు- నేడు ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక అభివృద్ధిని తెచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రతి 30 వేల జనాభాకు ఒక ఆస్పత్రి ఉండే విధంగా ధర్మవరంలో అర్బన్‌హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికీ ఒక విలేజ్ క్లినిక్, మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రిని నిర్మించి సంక్షేమం, అభివృద్ధిలో ధర్మవరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపారన్నారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డికి గజమాలతో సన్మానం

నేతన్న నేస్తం పథకం ద్వారా ఏటా చేనేత కార్మికులకు రూ.24 వేల చొప్పున ఒక్కో కుటుంబానికి ఈ 5ఏళ్లలో రూ.1.20 లక్షల సాయం అందించారన్నారు. పేదల పక్షాన పోరాడుతున్న జగనన్నకు ప్రజలంతా మద్దతు తెలిపి మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీని నమ్మితే సంక్షేమం పూర్తిస్థాయిలో ఆగిపోతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఉడుముల రాము, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, చాంద్‌బాషా, కేశగాళ్ల క్రిష్ణ, చందమూరి రాజగోపాల్‌రెడ్డి, తవిశల నాగభూషణరెడ్డి, జింకా కంబగిరి, మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, బొమ్మా హరి, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూటమిని కుప్పకూలుద్దాం



చినపానిపల్లిలో వృద్ధురాలి సమస్యను వింటున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: ప్రజలను మభ్య పెట్టేందుకు ఒక్కటైన టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిని కుప్పకూలుద్దామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నరసన్నగారిపల్లి, చినపానిపల్లి, చినగానిపల్లి, కమ్మవారిపల్లి, చెరువుముందరపల్లి, ఆకులవారిపల్లిలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతిపక్ష పార్టీలు పన్నుతున్న కుట్రలకు లొంగకుండా ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మీకు చేసిన మేలు ఏంటో మీరే ఆలోచించుకోవాలన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం తప్పుడు హామీలతో కూటమి ప్రయత్నిస్తోందన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఈ ఐదేళ్లలో అమడగూరు మండలానికి 15 తారు రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు వేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. సచివాలయ– వలంటీర్ వ్యవస్థతో పారదర్శక పాలన, సత్వర ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. వలంటీర్ల ద్వారా ప్రజలకు మేలు కలగడాన్ని జీర్ణించుకోలేక టీడీపీ అధినేత చంద్రబాబు పలువురి చేత ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, వారి సేవలను నిలిపి వేయించారన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మీ ముద్దుబిడ్డ అయిన తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషూరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, రాష్ట్ర భట్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, టౌన్ కన్వీనర్ సుధాకర్ రాజు, మండల అగ్రి చైర్మన్ నిర్మలారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి భారతిరెడ్డి, మండల పార్టీ పరిశీలకుడు డాక్టర్ సురేష్, సర్పంచ్ సరస్వతమ్మ, ఎంపీటీసీ వెంకటలక్ష్మమ్మ, నాయకులు వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, తిప్పిరెడ్డి, శంకర, నారాయణస్వామి, సోమశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, నరసింహారెడ్డి, జగదీష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నరసింహులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



షబ్బీర్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పల్లె గిమ్మిక్కుకు ఎదురుదెబ్బ

అమడగూరు: మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేస్తున్న గిమ్మిక్కులకు ఎదురు దెబ్బ తగిలింది. సోమవారం రాత్రి అమడగూరు సర్పంచ్ షబ్బీర్‌ను 'పల్లె' టీడీపీలో చేర్చుకున్నారు. గంటల వ్యవధిలోనే షబ్బీర్ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఇంటికి పిలిపించుకుని మరీ వైఎస్సార్‌సీపీ కండువా వేయించుకున్నారు. అనంతరం షబ్బీర్ మాట్లాడుతూ తనను గుర్తించి, సర్పంచ్‌ను చేసి, పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే దుద్దుకుంటకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అయితే 'పల్లె' తనకు, పంచాయతీకి అది చేస్తాం, ఇది చేస్తామంటూ మభ్య పెట్టి టీడీపీలో చేర్చుకున్నారన్నారు. 'పల్లె' ఎన్నికల గిమ్మిక్కును అర్థం చేసుకుని తిరిగి తాను వైఎస్సార్‌సీపీలో కొనసాగాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, నాయకులు హరినాథరెడ్డి, నరసింహారెడ్డి, దొడ్డెప్ప, పెద్దప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

ఓడీచెరువు : మండలంలోని మిట్టపల్లి పంచాయతీ వణుకువారిపల్లి, మల్లాపల్లిలో బుధవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాజునాయుడు తెలిపారు. ఉదయం 7.30 గంటలకే ప్రచారం ప్రారంభమవుతుందని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

పది మంది వలంటీర్లు రాజీనామా



పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్‌కు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

బత్తలపల్లి: టీడీపీ– జనసేన నాయకులు వలంటీర్లను దేశద్రోహులుతో పోల్చడం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేయడం నిరసిస్తూ బత్తలపల్లి సచివాలయం–2 పరిధిలోని పది మంది వలంటీర్లు తమ పోస్టులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్‌కు మంగళవారం అందజేశారు. రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా అడ్డుకుంటున్న కుట్రల గురించి ప్రజలకు వివరించి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం చేస్తామని చెప్పారు. రాజీనామా చేసిన వారిలో పరశురాంబాబు, కాటమయ్య, మండల శివయ్య, కుమ్మర దివాకర్, బి.గంగాధర్, ఎస్.బాబా, బాబావలి, బి.శ్రీకాంత్, కె.శివయ్య, ఆర్.యశ్వంత్‌కుమార్‌లు ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా

కొత్తచెరువు: బండ్లపల్లి పంచాయతీలోని ఏడు గ్రామాలకు చెందిన మొత్తం 21 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ రాధకు రాజీనామా పత్రాలు అందజేశారు. ఇక నుంచి తాము సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు.

మారాలలో..

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం మారాల గ్రామ వలంటీర్లు మంగళవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఎన్నికల సంఘం తమను అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేయవద్దన్నందుకు నిరసనగా తమ రాజీనామాలు చేసినట్లు జయకుమార్, సురేష్, జయప్రకాశ్, సదాశివ, సాయికుమార్‌రెడ్డి, శివ, మాధవి, జ్యోతి, శిరీష, నీరజ, చంద్రశేఖర్ తదితరులు తెలిపారు.

వంకరకుంటలో

నల్లమాడ: వంకరకుంట గ్రామ సచివాలయం పరిధిలోని 16 మంది వలంటీర్లు మంగళవారం తమ పోస్టులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులుకు అందజేశారు.

14 వరకు ఓటు నమోదు

అమడగూరు: ఓటు నమోదుకు ఈ నెల 14లోగా అవకాశం ఉంటుందని తహసీల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు కొత్తగా ఓటుహక్కు పొందడానికి మరో అవకాశం కల్పించారన్నారు. అలాగే సవరణలు ఉన్నా 14వ తేదీ లోగా తగిన ఆధారాలతో సరి చేసుకోవచ్చన్నారు. బీఎల్‌ఓలు మరోసారి ఓటరు లిస్టును తీసుకుని తప్పులను సరి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, సీనియర్ సహాయకులు శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని కేజీబీవీలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రిహానా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లకూ దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

వైఎస్సార్‌సీపీకి అండగా 'గిరిజనం' సిద్ధం



మద్దతు తెలుపుతున్న తండా వాసులు

పుట్టపర్తి రూరల్: వైఎస్సార్‌సీపీకి అండగా గిరిజనం సిద్ధం అంటూ నినదించారు. మంగళవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 18 వార్డు గోనేనాయక్ తండా, బడేనాయక్ తండా, బీడుపల్లి ఎస్సీ కాలనీల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. మేలు చేసిన జగనన్నను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన శ్రీధర్‌రెడ్డిని ఎన్నికల్లో ఆశీర్వదించాలని విన్నవించారు. ఈసందర్భంగా గిరిజన మహిళలతో కలసి నృత్యం చేశారు. జై జగన్, జై శ్రీధర్‌రెడ్డి అంటూ పూల వర్షం కురిపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, పరశురాంనాయక్, సూర్యాగౌడ్, పవన్‌కుమార్, సాయిగీత, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు సాయిలీలారెడ్డి, కవిత, కన్యాకుమారి, భారతి, నాయకులు మాధవరెడ్డి, లింగాల భాస్కర్‌రెడ్డి, రుషికేశవరెడ్డి, ఆదినారాయణరెడ్డి, దాసిరెడ్డి, రాంజీనాయక్, సోమ్లానాయక్, చింతా శ్రీధర్‌రెడ్డి, కడప రాజా, మురళి, గోపాల్‌రెడ్డి, ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం కొనసాగింపు



ఓటు అభ్యర్థిస్తున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

ఓడీచెరువు : వైఎస్ జగన్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్‌కు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, పార్టీ కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ళ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్‌రెడ్డి, బూత్‌లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచులు వెంకటరమణమ్మ, జగన్‌మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు, అశోక్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486